


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం

ఆసిఫాబాద్

మంగళవారం 26 ఆగస్టు 2025 పేజీలు 04


## ప్రజావాణి దరఖాస్తులను

# త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ గస్టు :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం శేషపల్లి గ్రామానికి చెందిన నక్క పవన్ కుమార్ తమ కుటుంబం గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని కొంతమంది అక్రమంగా ఆక్రమించుకొని తమను బెదిరిస్తున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండల కేంద్రానికి చెందిన పుప్పాల మహేష్ తనకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాలలో బి. సి. క్యాటగిరి క్రింద ఎం.పి.సి. మొదటి సంవత్సరంలో సీట్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం దాంపూర్ గ్రామానికి చెందిన అర్కాం గంగారాం, అర్కాం పోశయ్య తాము గత 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన కొప్పుల సత్యనారాయణ తమ తాతల నుండి తమకు రావలసిన వాటా భూమిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.



మిగితా.. 2లో

## ర్యాగింగ్‌కు పాల్పడితే

## క్రిమినల్ చర్యలు తీసుకుంటాం

### - బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**బెల్లంపల్లి, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్:**

విద్యాసంస్థల్లో ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే



వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హెచ్చరించారు.


( మిగితా.... 2లో )

### తెలంగాణ రాష్ట్రానికి అక్షయపాత్రగా

## సింగరేణి సంస్థ

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి తోడ్పాటు
- కానీ రిటైర్డ్ ఉద్యోగులను విస్మరిస్తున్న సింగరేణి

3లో




## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందించే దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్ ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని జనకాపూర్ వార్డుకు చెందిన సమీన వేగం తన ఇల్లు ఇటీవల వర్షాలకు కూలిపోయినందున నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం గోదావరి కాలనీకి చెందిన ఇగురపు తార తాను రెబ్బెన మండలం గంగాపూర్ శివారులో కొనుగోలు చేసిన భూమికి పట్టా జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన సమిత్ దాస్ తన కూతురికి ఆసిఫాబాద్ మండలం బాబాపూర్‌లో గల మైనారిటీ బాలికల గురుకులంలో సీటు ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు.



( మిగితా... 2లో )

## గంజాయి పై

# ఉక్కు పాదం

### - వ్యవసాయ భూమిలో 95 గంజాయి

### మొక్కలు స్వాధీనం

### - ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**ఆదిలాబాద్(నార్నూర్), సూర్య మేజర్ న్యూస్.**

పోలీసు అందిన సమాచారం మేరకు సిసిఎస్ బృందం మరియు నార్నూర్ పోలీసులు సంయుక్తంగా నార్నూర్ మండలంలోని సుంగాపూర్ గ్రామ శివారులో గాంజాయ్ పండిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు పంటచేళ్లలో తనిఖీ చేయగా, నార్నూర్ మండలం సుంగాపూర్ గ్రామ నివాసి కొడప దేవురావు తండ్రి పేరు మారుతి అనే వ్యక్తి వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా పండిస్తున్న 95 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకుని అతనిపై నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఎన్ డిపిఎస్ కేసు నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ, వ్యవసాయ భూమిలో చట్ట వ్యతిరేకంగా గంజాయి మొక్కలను పండిస్తున్న వ్యక్తి పై నార్నూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం అహర్నిశలు విధులను నిర్వర్తిస్తుందని, గంజాయిని జిల్లాలో రూపుమాపడానికి



( మిగితా... 2లో )

## గణపతి నవరాత్రులను

### సామరస్యంతో జరుపుకోవాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ గస్టు :**

ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పురస్కరించుకొని గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలంతా సామరస్యంతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్, పంచాయితీ, పోలీస్, విద్యుత్ ఇతర సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటు కొరకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా పొందాలని, అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ లైన్లు, ట్రాన్స్ఫార్మర్ల సమీపంలో మండపాలను నిర్మించవద్దని, రక్షణతో కూడిన వైరింగ్ వ్యవస్థను వినియోగించాలని, షార్ట్ సర్క్యూట్ లను నివారించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇన్వర్టర్లు, జనరేటర్లను ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని, విద్యుత్ సిబ్బందితో వైరింగ్ తనిఖీ చేయించుకోవాలని, ఇందు కొరకు టోల్ ఫ్రీ నం.1912లో సంప్రదించాలని తెలిపారు. గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధించి మండపం ఎత్తు, వెడల్పు, ఏర్పాటు చేసిన ప్రదేశం వివరాలను సమర్పించినట్లయితే నిమజ్జనం రోజున రూట్ మ్యాప్ రూపొందించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.



( మిగితా... 2లో )

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

బెల్లంపల్లి పట్టణం బూడిదగడ్డ బస్తీకి చెందిన ఎనగందుల మౌనిక ఇందిరమ్మ ఇండ్ల అర్హుల సర్వేలో తనను అర్హులుగా ఎంపిక చేశారని, కానీ అర్హుల జాబితాలో తన పేరు లేదని, ఈ విషయమై విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు పట్టణానికి చెందిన దొంగారి సాంబక్క తన భర్త చనిపోయినందున తనకు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట పట్టణం గోదావరి రోడ్ కు చెందిన మామిడి రాజశేఖర్ తాను ఇంటర్ ఒకేషనల్, ఎం. ఎల్. టి. ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేశానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణం రామ్ నగర్ ప్రాంతానికి చెందిన చిట్యాల లింగయ్య, భీమయ్య, కంది సమ్మిరెడ్డి లు తమ దరఖాస్తులో వారి నివాసాలకు వెళ్లే దారిలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, రోడ్డుపై చెత్త వేసే వారికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. మంచిర్యాల జిల్లా చౌక ధరల దుకాణాల డీలర్ల సంక్షేమ సంఘం ప్రతినిధులు తమ దరఖాస్తులో గత 5 నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్ విడుదల చేయాలని కోరారు. మందమర్రి మండలం శంకర్ పల్లి గ్రామస్తులు తమ గ్రామం నుండి సండ్రోన్ పల్లి గ్రామానికి వెళ్లే రహదారి మరమ్మత్తులు చేపట్టి పాలవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొట్టే సంపత్ కుమార్ తమ గ్రామానికి ప్రధాన రహదారి ధ్వంసమైనందున రసూల్ పల్లి నుండి చిర్రకుంట వరకు రెండు వరసల రహదారి మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రులను సామరస్యంతో జరుపుకోవాలి
### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మొదటి పేజీ తరువాయి...

అగ్ని ప్రమాదాలతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం రోజున ఆబ్కారీ మధ్య నిషేధ శాఖ ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించాలని, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యులు, సిబ్బంది, అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిమజ్జనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు గాను చెరువులు, గోదావరి నది, ఇతర నిమజ్జన ప్రాంతాలను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లా పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని, మున్సిపల్, పంచాయితీ శాఖల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నిమజ్జనం రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఇందారం సమీపంలోని గోదావరి వంతెన వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిమజ్జనానికి అవసరమైన లైట్లు, క్రేన్లు ఇతర ఏర్పాట చేయాలని తెలిపారు.

డి.సి.పి. మాట్లాడుతూ గత సంవత్సరం 2 వేల 400 విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు జారీ చేయడం జరిగిందని, ఈసారి మండపాల సంఖ్య పెరిగే



అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి గొడవలు, ప్రాణ నష్టం జరగకుండా నిఘా నిర్వహిస్తామని, మండపాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. మండపాలలో రాత్రిపూట నిర్వాహకులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని, భారీ విగ్రహాల వద్ద సి. సి. కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్‌కు పాల్పడితే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం
### - బెల్లంపల్లి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

మొదటి పేజీ తరువాయి...

త్వరలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కాబోవుతున్న తరుణంలో బెల్లంపల్లి 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాగింగ్ నియంత్రణపై 1 టౌన్ ఇన్స్పెక్టర్ సోమవారం బెల్లంపల్లి పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులకు సూచనలు ఇస్తూ విద్యా సంస్థలలో ర్యాగింగ్‌కు పాల్పడటం అనేది తీవ్రమైన నేరమంగా పరిగణించబడుతుందని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని, ముఖ్యంగా సీనియర్ల ముసుగులో జూనియర్ విద్యార్థుల పట్ల అసాంఘిక కృత్యాలకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరిస్తూ విద్యాసంస్థల నుండి తొలగించడంతో పాటు ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడే విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, దీనితో ర్యాగింగ్ పాల్పడిన విద్యార్థుల విద్యా, ఉద్యోగ, భవిష్యత్తు అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నియంత్రణకై యాజమాన్యం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వుంటుందని, ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని, నూతనంగా వచ్చిన విద్యార్థుల కొసం ప్రత్యేక పరివేక్షణ వుండాలని, ముఖ్యంగా ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలతో పాటు సెమినార్లు, వర్క్‌షాపులు నిరంతరం నిర్వహించాలని. విద్యార్థులు ఫిర్యాదు చేసేందుకుగాను 24గంటల హెల్ప్‌లైన్ నంబర్లను విద్యాసంస్థల యాజమాన్యం అందుబాటులో వుంచాలని, విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని, ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని, ర్యాగింగ్‌కు పాల్పడడం ద్వారా విద్యా భవిష్యత్తు నాశనం అవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచిస్తూ, ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని, కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విధ్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలియజేసారు. విద్యార్థిని విద్యార్థిని ఎవరైనా అవహేళన చేసిన అవమానంగా మాట్లాడిన ర్యాగింగ్ చేసిన వెంటనే డయల్ 100, హెడ్ కానిస్టేబుల్ స్వప్న సెల్ నెంబర్ 8712580662, షీ టీమ్ మంచిరియాల్ ఎస్.ఐ హైమ 8712581092, ఇన్స్పెక్టర్ బెల్లంపల్లి 1 టౌన్ 8712656559 లకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

### పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం
## విఫలం చెందింది
### - బీజేపీ మండల అధ్యక్షుడు బోరే రవీందర్

**బోథ్,ఆగస్టు 25 సూర్య మేజర్ న్యూస్ :**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం చెందిందని బీజేపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యుని పిలుపు మేరకు బోథ్ మండల కేంద్రంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి




కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యాల మీద బోథ్ పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీతో వెళ్లి తహశీల్దార్ సుభాష్ చంద్ర కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల క్రితం భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బోరే రవీందర్, రైల్వే బోర్డు మాజీ సభ్యుడు జీవీ రమణ, బోథ్ మండలంలోని రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు, మండల నాయకులు, బూత్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

### ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి
## త్వరగా పరిష్కరించాలి
### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

కాగజ్ నగర్ మండలం నజురుల్ నగర్, దుర్గ నగర్ కు చెందిన సుమతి మండల్ ఇటీవల కురిసిన భారీ వర్షానికి తన చేనులో గల వరి, పత్తి పంటలు మునిగినందున సర్వే జరిపి నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. కాగజ్ నగర్ మండలం నజ్రుల్ నగర్ కు చెందిన చంద్రకాంత్ మండల్ తనకు జారీ చేసిన పట్టాదారు పాసుపుస్తకం లో పేరు తప్పుగా నమోదు అయినందున సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.



కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని ఎస్.పి.ఎం. ఓల్డ్ కాలనీకి చెందిన ప్రజలు తమ కాలనీలో పందుల సంచారం ఎక్కువైనందున నివారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణానికి చెందిన అక్షర చిట్ ఫండ్ బాధితులు తాము అక్షర చిట్ ఫండ్ లో జమ చేసిన డిపాజిట్ డబ్బులను ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

## గంజాయి పై ఉక్కు పాదం
### - వ్యవసాయ భూమిలో 95 గంజాయి మొక్కలు స్వాధీనం.
### - ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

మొదటి పేజీ తరువాయి...

అనుక్షణం జిల్లా పోలీస్ యంత్రాంగం కృషి చేస్తుంటారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి జిల్లాలో లభ్యమవ్వకుండా పటిష్టమైన చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి పండించడం, వ్యాపారం చేయడం, సేవించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. లభ్యమైన 95 గాంజాయ్ మొక్కల విలువ బహిరంగ మార్కెట్లో ఒక మొక్క పదివేల చొప్పున మొత్తం 9.5 లక్షల విలువ చేస్తుందని తెలిపారు. వాటి బరువు 12.4 కిలోలు గా ఉంటుంది. సంఘటన స్థలంలో వ్యవసాయ అధికారి చే ధ్రువీకరించి పంచనామ నిర్వహించి కేసు దర్యాప్తును చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నట్లు గంజాయి పై ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి జిల్లాలో గంజాయి లేకుండా చర్యలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్నూర్ సీఐ పి ప్రభాకర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, నార్నూర్ ఎస్సై కే అఖిల్, సిసిఎస్ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి పిర్యాదులను
## సత్వరమే పరిష్కరించాలి
### - ప్రజావాణి లో 139 దరఖాస్తులు

**ఆదిలాబాద్, సూర్య మేజర్ న్యూస్**

ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ట్రైనీ కలెక్టర్ సలోని వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా 139 ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ స్రవంతి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్రానికి అక్షయపాత్రగా

# సింగరేణి సంస్థ

## - తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి సింగరేణి తోడ్పాటు
## - కానీ రిటైర్డ్ ఉద్యోగులను విస్మరిస్తున్న సింగరేణి

**మందమర్రి, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి నల్ల బంగారం మేలిమి బంగారం రాగి ఖనిజాన్వేషణల వైపు అడుగులు వేయడంతో తెలంగాణ గడ్డ పులకించి పోతున్నది. ఆకాశమే హద్దుగా ఇతర రంగాలలోనికి అప్రతిహితముగా ముందుకు దూసుకొని పోతున్నది. బొగ్గు ఉత్పత్తిలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమిస్తూ లాభాలను గడిస్తూ తెలంగాణకు ఒక అక్షయపాత్రగా సింగరేణి సంస్థ నిలుస్తుంది. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి అవసరమైన నిధులను సమకూరుస్తున్నది సింగరేణి. ఒక్క మాటలో చెప్పాలంటే బంగారు బాతు గుడ్డుగా సింగరేణి తెలంగాణకు చేదోడుగా నిలుస్తోంది. 51:49 శాతం తెలంగాణ కేంద్ర ప్రభుత్వాల వాటాలతో సింగరేణి సంస్థ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది. అనేక రివార్డులు అవార్డులు అందుకుంటూ సంస్థ దేశంలోనే అగ్రగామి నిలుస్తున్నది. సంస్థకు లాభాలకు పునాదులు వేసిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులను మాత్రం సంస్థ విస్మరిస్తున్నది. భూగర్భ గనులలో బొగ్గును వెలికితీయుటకు పైకప్పు పడిపోకుండా కట్టెలను సహాయంగా నిలబెడుతుంటారు, అక్కడ బొగ్గు తీసిన తర్వాత ఈ కట్టెలు నిరుపయోగం అవుతాయి, ఇదేవిధంగా సింగరేణిలో అహర్నిశలు చెమట రక్త మాంసాలు ధారపోసి చీకటి గుహలలో విషవాయుల మధ్య అనుక్షణం ప్రమాదంతో బొగ్గును వెలికి తీసి దేశానికి ఇంధనం, విద్యుత్ శక్తిని అందించిన రిటైర్డ్ ఉద్యోగులను ఈ కట్టెల మాదిరిగానే విస్మరిస్తున్నారు. ఇప్పటివరకు సంస్థ స్వంతంగా రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి ఒక్క పథకం కూడా ప్రవేశపెట్టలేదనేది ఇది ఒక విచిత్రమైన విషయం. ఇతర పారిశ్రామిక సంస్థలలో ప్రభుత్వ శాఖలలో రిటైర్డ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలతో పాటు ఉచిత మెరుగైన ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. గోదావరిఖనిలో సంస్థ ఆర్థిక సహాయంతో ఒక వైద్య కళాశాలనే స్థాపించినప్పటికీ రిటైర్డ్ ఉద్యోగులకు మాత్రం నామమాత్రపు వైద్య సౌకర్యాలు అందిస్తున్నారు. మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని ఓపెన్ కాస్ట్ మట్టి కుప్పలు ఎక్కి మొత్తుకుంటున్న పట్టించుకున్న నాథుడే లేడు. మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి వైద్య సౌకర్యాలు కల్పించుటకు తన వంతు కృషి జరుపుతున్నప్పటికి యాజమాన్యం మాత్రం కనికరించడం లేదు. రిటైర్డ్ ఉద్యోగులకు ప్రస్తుతం కల్పిస్తున్న 8 లక్షల వైద్య సౌకర్యాలకు అదనంగా మరో రెండు లక్షల అమలు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సింగరేణి యాజమాన్యాన్ని ఆదేశించినప్పటికీ నేటి వరకు కూడా అమలుకు నోచుకోవడం లేదు. ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రజా భవన్ లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో స్వయంగా ఉపముఖ్యమంత్రికి ఇందిరా భవన్ గాంధీభవన్ లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబుకు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు సార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం శూన్యం. ప్రజా కార్మిక నాయకుడు మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి నిరంతరాయంగా ఫోన్ వాట్సాప్ ద్వారా స్పందిస్తూ తన వంతు కృషి చేస్తానని పలుసార్లు హామీ ఇస్తున్నారు. మంత్రి సోమాజిగూడ నివాసంలో ప్రజాపాలన గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. మంత్రుల చూచనలను, ఆదేశాలను యాజమాన్యం రిటైర్డ్ ఉద్యోగుల పట్ల ఉదాసీన వైఖరి కనబరిస్తున్నది. చైర్మన్ బలరాం కూడా వాట్సాప్ సందేశాలకు స్పందిస్తూ తప్పక మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చినప్పటికీ, కానీ హామీ మాత్రం ఎండమావులుగానే మిగిలిపోతున్నది. చాలీచాలని దుర్లభమైన పెన్షన్ తో జీవనం కొనసాగించలేక అల్లాడిపోతున్నారు పదవి విరమణ పొందిన ఉద్యోగులు. ఇప్పటికే చాలా మంది రిటైర్డ్ ఉద్యోగులు సంస్థ నుండి మెరుగైన వైద్య సంబంధిత ఉపశమనం పొందకుండా అనారోగ్యాలతో వారి అంతిమ విధికి వెళ్ళిపోతున్నారు.


### ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలి
### - సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దండంరాజు రాంచందర్ రావు



దయార్ద్ర హృదయుడు మానవతావాదిగా సింగరేణియుల హృదయాలను గెలుచుకుంటున్న చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం మెరుగైన ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించి రిటైర్డ్ ఉద్యోగుల హృదయాలను కూడా గెలుచుకుంటారని ఆశిస్తున్నాను. మా శేష జీవితాన్ని ఆరోగ్యవంతంగా గడుపుటకు ఆరోగ్య భిక్ష పెడతారని, అందుకు సత్వరమే తగు ఆదేశాలు విడుదల చేయాలని మనసారా వేడుకుంటున్నాము.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి ... జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంటవెంటనే ఆన్ లైన్ లో పొందుపరచాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యుల వివరాల నమోదు ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి వారి మండలాలను సందర్శిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ బడులు తనిఖీ చేయాలన్నారు.



అనంతరం మట్టి గణపతులను పూజించే విధంగా అవగాహన కలిగించేలా అదనపు కలెక్టర్లతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి ఎంతో హాని కలుగుతుందని అన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను పూజించాలని చెప్పారు. దీని ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారిమి అవుతామని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలి
## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**రెబ్బెన,ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా



ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని రెబ్బెన మండలం [illegible] గ్రామపంచాయతీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టిక, తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, నిత్యవసర సరుకులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల హాజరు 100 శాతం ఉండేలా ఉపాధ్యాయులు ప్రతిరోజు సమీక్షించాలని, గైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు క్రమం తప్పకుండా విద్యార్థులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధమైన తాగునీటిని అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం తయారీ సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి నిర్మాణం త్వరగా పూర్తిచేసే విధంగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బెన మండల విద్యాధికారి వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## మండల స్థాయి బోధనోపకరణాల మేళా

**కాసిపేట, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనోపకరణముల మేళా నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తమసృజనాత్మక ప్రతిభను ప్రతిబింబించే బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఈ మేళాను జిల్లా విద్యాధికారి యాదయ్య ప్రారంభించి ప్రతి బోధనోపకరణాన్ని నిశితంగా పరిశీలించారు. ఉపాధ్యాయుల సృజనాత్మకతను అభినందిస్తూ ఆయన మాట్లాడుతూ, ఇలాంటి బోధనోపకరణాలు విద్యార్థుల్లో అభ్యాసం పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడతాయని, ప్రతి పాఠశాలలో బోధనోపకరణాల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. బోధనోపకరణాలు విద్యార్థి-కేంద్రిత బోధనలో కీలక పాత్ర పోషిస్తాయి, ఉపాధ్యాయులు బోధనోపకరణాల ద్వారా విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా బోధించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు చౌదరి సత్యనారాయణమూర్తి, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ మేళా ఏర్పాట్లను మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామి సమన్వయం చేయగా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మామిడిపెల్లి సాంబమూర్తి, రమేష్ రాథోడ్, సుధాకర్ గారు పర్యవేక్షించారు. మేళాలో పాల్గొన్న ఉపాధ్యాయులు తమ బోధనోపకరణాల వినియోగాన్ని వివరించి విద్యా రంగం అభివృద్ధికి ఇది ఒక ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## ఇండ్లను కూల్చి వేయవద్దని ధర్నా...
## - కోర్టు బిలిఫ్స్ ను, జేసీబీని అడ్డుకుని సోమగూడెం బైపాస్ రోడ్డుపై బాధితుల ధర్నా.

**బెల్లంపల్లి, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్:**

తమ ఇల్లుకూల్చివేయవద్దని తమకు కోర్టు మరి కొంత సమయం ఇవ్వాలని కోరుతూ రోడ్డు పైకీ సర్వే నెంబర్ బాదితులు జాతీయ రహదారి సోమగూడెం బైపాస్ రోడ్డు పై సోమవారం ధర్నా నిర్వహించారు. బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి శివారు లోని సర్వే నెంబర్ 3 పైకి (3/9)భూమిని ఆక్రమించి కొందరు నిర్మించిన ఇళ్లను కాళీ చేయాలని లేదంటే తామే కూల్చి వేస్తామని బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి జే. ముకేష్ ఈ పీ ఆర్డర్ ను జారీచేశారు. దీంతో కోర్టు బిలిప్స్ జే సీ బీ తీసుకొని వచ్చి ఇల్లు కూల్చివేయడానికి వెళుండగా బాధితులు వారిని అడ్డుకున్నారు. జే సీ బీ కి అడ్డంగా రోడ్డు పై కూర్చొని ధర్నా నిర్వహించారు. సింగరేణి లో పని చేసి పదవీ విరమణ చేసిన తర్వాత వచ్చిన డబ్బులతో నాడు సామల బుచ్చయ్య వద్ద భూమి కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నట్లు బాధితులు పేర్కొన్నారు. కోర్టు ఆర్డర్ లో కేవలం 72 గంటలు మాత్రమే సమయం ఇచ్చారని ఈ సమయం సరిపోదని మరింత సమయం ఇవ్వాలని బాదితులు పేర్కొన్నారు. కోర్టు ఆర్డర్ లో ఉన్న సర్వే నెంబర్ తాము నివసిస్తున్న ఇళ్ల సర్వే నెంబర్ వేరు వేరుగా ఉన్నాయని వారు తెలిపారు.



## ప్రకృతిలో సహజమైన వనరులతో లభించే సేంద్రీయ ఎరువు 'జీవామృతం'

**మందమర్రి, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్.**

రసాయనాలు అవసరం లేకుండా ఆవుల పేడ, మూత్రం ఉపయోగించి ప్రకృతిలో లభించే సహజమైన వనరుల ద్వారా జీవామృతం అనే సేంద్రీయ ఎరువును తయారు చేసుకోవడం ద్వారా వ్యవసాయాన్ని సుభిక్షంగా కొనసాగించవచ్చని, ఈ సహజ ఎరువు సారవంతాన్ని పెంచి పంటలకు మెరుగైన పోషణను అందిస్తుందని మందమర్రి మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి తెలిపారు. మండలంలోని ఆదిల్ పేట్ గ్రామంలో సోమవారం ద్రవ జీవామృతం తయారీ విధానం, సేంద్రీయ ఎరువును వాడుట ద్వారా కలుగు ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరగాయలు పండిస్తున్న రైతులకు జాతీయ సహజ వ్యవసాయ మిషన్ 2025 ద్వారా శిక్షణ ఇచ్చి పంటలు పండించు విధానంపై అవగాహన కల్పించుట జరుగుతుందని ఎటువంటి రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ పర్యావరణాన్ని రక్షించుకుంటూ చేసే సాగు విధానాల్ని సహజ వ్యవసాయంగా పేర్కొంటారని అన్నారు. ఈ ద్రవ జీవామృతం నేలకు అందించుట ద్వారా నేలలో సూక్ష్మ జీవుల చర్యలు పెరిగి భూసారం అభివృద్ధి చెంది తద్వారా నాణ్యమైన పంటలు పండుతాయని, ఒక ఎకరాకు ఒక్కసారి వాడుటకు 200 లీటర్ల సామర్థ్యం గల డ్రమ్ము ఉపయోగించి 180 లీటర్ల నీరు, 10 కిలోల నాటు ఆవు పేడ, 10 లీటర్ల నాటు ఆవు మూత్రము, రెండు కిలోల శెనగపిండి, రెండు కిలోల బెల్లము, రెండు కిలోల మంచి పుట్టమన్ను కలుపుకొని వారం రోజులు పులియపెట్టి వారం రోజుల ద్వారా పంటకు అందించుట ద్వారా భూమిలో సూక్ష్మజీవుల చర్యలు పెరిగి సేంద్రీయ కర్బన శాతం పెరిగి పాటుగా పంటకు అందడం ద్వారా నాణ్యమైన సహజసిద్ధమైన రంగు, రుచి నాణ్యత కలిగిన పంటను పొందవచ్చునని, తయారుచేసే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన పూర్వక పద్ధతి ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆదిల్ పేట గ్రామ రైతులు పాల్గొన్నారు.

అప్పుడే మంచిగా ఉండే....

## ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సన్నాహం - స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలి - పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే: బాల్క సుమన్

**రామకృష్ణాపూర్, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్**

ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకే అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా చెన్నూరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. కుర్మపల్లి లోని ఆయన ఇంట్లో ఏర్పాటు చేసిన స్థానిక సంస్థల



ఎన్నికల సన్నాహక సమీక్ష సమావేశములో మాట్లాడారు.. ఇరవై నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, కెసిఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని కాపాడలేని స్థితిలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్న భావాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఈ నెల 28 వ తేదీ నుండి రామకృష్ణాపూర్, మందమర్రి, చెన్నూరు, భీమారం, జైపూర్ పట్టణాలలో అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరుగుతుందని, ప్రజలకు జరుతున్న అన్యాయాలను ప్రశ్నించడానికి ఈ వేదిక ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇస్తానన్న నలభై ఐదు వేల ఉద్యోగాలు ఎమ్మెల్యే వివేక్ ఎందుకు ఇప్పటికీ ఇవ్వలేదని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తానన్న మాట ఎటుపాయే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అభయహస్తం అమలు గాలికి వదిలేశారన్నారు. ఎరువుల కొరత, కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, కరెంట్ కోతలు, రైతు బంధు, బరోసా, రుణ మాఫీలు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలతో బుద్ధి చెప్పించుటడానికి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డా. రాజరమేష్, మండల, పట్టణ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జైపూర్‌లో పేకాటరాయుల అరెస్ట్

**జైపూర్, ఆగస్టు 25 : సూర్య మేజర్ న్యూస్**

జైపూర్ మండలం నర్వ గ్రామ శివారులో పేకాట స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేశారు.అక్రమంగా పేకాట ఆడుతున్న ముగ్గురిని పట్టుకుని అరెస్టు చేసినట్లు జైపూర్ ఎస్సై శ్రీధర్ తెలిపారు. నిందితుల వద్ద నుండి మూడు మొబైల్ ఫోన్లు,రూ.14,100 నగదు స్వాధీనం చేసుకున్నామని ఆయన వివరించారు.ఎస్సై మాట్లాడుతూ..సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలిగించే అక్రమ కార్యకలాపాలు ఏవీ సహించబోమన్నారు. గ్రామాలు,పట్టణాల్లో జూదం, పేకాట,మద్యం,గంజాయి వంటి చట్టవిరుద్ధ చర్యలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.ప్రజలు కూడా ఇలాంటి అక్రమాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నివారణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని ఎస్సై శ్రీధర్ అన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**సారంగాపూర్,ఆగస్టు 26,సూర్య మేజర్ న్యూస్**

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ తెలిపారు.జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు,మండలంలోని ధని గ్రామంలో సోమవారం ఉదయం 4



గంటల నుంచి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.సరైన ధ్రువపత్రాలు లేని 84 ద్విచక్ర వాహనాలను,రెండు ఆటో లను సీజ్ చేసి,వాటి పత్రాలు తనిఖీ చేసినట్లు ఆయన వెల్లడించారు.నేరాల నియంత్రణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు,గ్రామంలో కొత్త వ్యక్తులు నేరస్తులు షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని,వాహనాలు నడిపే సమయంలో సరైన ధ్రువపత్రాలు వెంబడే ఉంచుకోవాలని,గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ కెమెరాలు అమర్చుకోవాలని అయిన సూచించారు.గ్రామాలలో ఎవరైనా నిషేధిత గంజాయిని విక్రయించిన లేదా రవాణా చేసిన, 8712659599 కి ఫోన్ చేసి సమాచారం అందించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఎస్సై శ్రీకాంత్, నిర్మల్ రూరల్ ఎస్సై లింబాద్రి, రవీందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

**భైంసా రూరల్,ఆగస్ట్ 25,సూర్య మేజర్ న్యూస్**

తానూర్ మండలం బోసి గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని మాటేగాం గ్రామ రజక సంఘం నాయకుడు సట్ల నరేష్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.భూమి కోసం,భుక్తి కోసం,పేద ప్రజల బానిన సంకెళ్ళ విముక్తి కోసం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం సిగ్గుచేటని అన్నారు. ధ్వంసమైన విగ్రహం స్థానంలో ప్రభుత్వం కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటయోధురాలుని గౌరవించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పంట నష్టం వాటిల్లిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**లోకేశ్వరం,ఆగస్ట్ 25,సూర్య మేజర్ న్యూస్**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారి వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్ట పరిహారం అందించాలని భారతీయ జనత పార్టీ లోకేశ్వరం ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఓడ్నాల మురళీ,కొందాపురం రాజశేఖర్,మండల ఉపధ్యక్షులు గొడిసెల సంతోష్ గౌడ్,ఎస్టీ మోర్చ గంజాల గంగాధర్,మండల కార్యవర్గ సభ్యులు ఆడె బలరాం,భూత గంగాధర్,నాయకులు భుమన్న,మహిళా మోర్చ సరస్వతీ,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థిని

**ముధోల్,ఆగస్ట్ 25,సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ అథ్లెటిక్ అసోసియేషన్ ద్వారా నిర్మల్ లోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి క్రీడల్లో ముధోల్ మండల కేంద్రములోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన రుమ్మెల్ల యోగిత 60మీ.మరియు 600 మీ.ల పరుగుపందెంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానాచార్యులు సారథి రాజు తెలిపారు. ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థినికి మరియు అందుకు కృషి చేసిన పిఇటిలు కైలాస్,శ్రీనివాస్ లను ప్రబంధకారిణి సభ్యులు,ప్రధానాచార్యులు, ఆచార్యులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.గెలుపొందిన విద్యార్థిని ఈనెల 30,31 వ తేదీ లలో మహబూబ్ నగర్‌లో జరుగు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటుందని తెలియజేశారు.

## పంట నష్టంవాటిల్లిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ముధోల్,ఆగస్ట్ 25,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రైతన్నలకు పంట నష్టం వాటిల్లి అప్పులపాలయ్యారని ముధోల్ బిజెపి శ్రేణులు మండల తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు ఆకాల వర్షాలు భారీ నష్టాలను చేకూర్చాయని వెంటనే ప్రభుత్వం పంట నష్టం అందించి రైతన్నలను ఆదుకోవాలని నాయకులు తెలిపారు. అంతేగాకుండా అర్హులైన రైతులకు రుణమాఫీ అమలు చేసి ఆదుకోవాలని అన్నారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వినతిపత్రంలో తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కోరి పోతన్న,మాజీ ఎంపీటీసీ భూమేష్,బీజేపీ నాయకులు తాటివార్ రమేష్,మాజీ ఉప సర్పంచ్ మోహన్,నాయకులు జీవన్,శ్రీనివాస్,సప్పటోల్ల పోతన్న,తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు

**సోన్, ఆగస్టు 25 సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను, హామీలను అమలు చేయాలని మండల బిజెపి నాయకులు సోమ వారం తాసిల్దార్ మల్లేష్ రెడ్డికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు మార గంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ లు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు 21 నెలలు అవుతున్న, ఆసరా పెంచన్లు 4000, వికలాంగులకు 6000,రైతులకు రుణమాఫీ, రైతు భరోసా,నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని స్థానిక తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు మామిడాల సంతోష్, సుంచు నవీన్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ ముథకపల్లి నరేష్, ఉపాధ్యక్షులు గంగాధర్, గంగయ్య,నాయకులు గడ్డం నర్సయ్య,సొన్నపేట గంగారెడ్డి, బర్మా రాజా నర్సయ్య, అమృత్,శ్రీనివాస్ ,రాజు, పోశెట్టి,నారాయణ,కళ్యాణ్,సాయిరెడ్డి,మనోహర్, సత్యం, నర్సయ్య,రాజు, బూత్ అధ్యక్షులు వెంకట నర్సయ్య,గణేష్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలి - తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ధర్నా

**నేరడిగొండ ఆగస్టు 25 సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీల పైన మండల తాసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బూటకపు హామీలను పిచ్చి గద్దెనెక్కిందని అన్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ప్రజలకు ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేక పోయిందని విమర్శించారు. అలాగే అబద్దపు మాటలతో ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తుందని ఆయన ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఇటీవల కురిసిన రాష్ట్రంలో భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 15000 రూపాయల నష్ట ప్రకారం చెల్లించాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పసల్ బీమా పథకాన్ని వెంటనే రైతులకు అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని వినతి పత్రం ద్వారా తాసిల్దార్ కలీంకు వినత్పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరుశు రాం జాదవ్, రాజేందర్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు గట్టు నారాయణ, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు కృష్ణ, ధ్రువరాజు, ఆడేపు రమేష్, సీనియర్ నాయకులు కొట్నాక్ కోటేష్, శ్రీధర్ రెడ్డి, రంజిత్, రాజేశ్వర్, తదితరు బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## రేషన్ డీలర్ల వినతిపత్రం అందజేత

**దస్తురాబాద్,ఆగస్టు 25 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని రేషన్ డీలర్ల పెండింగ్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం మండల తహసిల్దార్ విశ్వంబర్ కి మండల రేషన్ డీలర్లు వినతిపత్రం అందజేశారు.పేరుకుపోయిన బకాయిలతో ఆర్థిక పరిస్థితి అదోగమనమైందని అన్నారు. ఇందులో మండల రేషన్ డీలర్ల్ శ్రీనివాస్, శేఖర్, వెంకటేశ్వర్లు, గంగరాజం, గంగాధర్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

## నోట్ బుక్ ల పంపిణీ.

**బేల, ఆగస్టు 25, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని మసాలా బి గ్రామంలో అడానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్ ఆధ్వర్యంలో నోట్ బుక్ లు పంపిణీ చేశారు. సతీష్ పవార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏఅవసరం ఉన్నా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు తేజ్ రావ్ మస్కే సుదర్శన్ బత్తుల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల అవకతవకలపై బీజేపీ ఆమరణ దీక్ష

వాంకిడి ఆగస్టు 25,సూర్య మేజర్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో జరిగిన అవకతవకలను ఖండిస్తూ, నిజమైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వాంకిడి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభమైంది. ఈ దీక్షను భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎలగతి సుచిత్ చేపట్టారు.దీక్షా స్థలంలో సుచిత్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు నిజంగా అర్హులైన పేదలకు చేరకుండా అవకతవకలకు గురవుతున్నాయని ఆరోపించారు. ఇళ్లు లేని నిరుపేదలు ఇబ్బందులు పడుతుంటే, అర్హతలేని వారికి ఇళ్లు కేటాయించడం తీవ్రంగా ఖండించదగిన విషయమన్నారు. వెంటనే విచారణ జరిపి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ దీక్షకు వాంకిడి మండల అధ్యక్షులు చీడర్ల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు పేందూర్ మారుతి, బీజేవైఎం మండల అధ్యక్షులు మండోకర్ వికాస్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి దుర్గం అక్షయ్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు లోనరె గణేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

